జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 27 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 7

# నేడు జరిగే గ్రామసభల్లో ప్రతి ఒక్క ఓటరు ఓటును పరిశీలించుకోండి : జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 26 ,(ప్రజా జ్యోతి )** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని,ఓటు హక్కు మన ప్రజాస్వామ్యానికి పునాది అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అనంతరం ఓటర్ లిస్టులో తమ తమ పేర్లు నమోదు అయ్యాయా అనే సందేహాలను తెలుసు కునేందుకు తెలుసుకునేందుకు ఈ నెల 27 న గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించబడ తాయన్నారు ,గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఈ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు, ఈ సభల్లో బూత్ లెవల్ అధికారులు, బీఎల్ఓలు, ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని కాబట్టి ప్రతి ఓటరూ ఈ సభకు హాజరై, ఓటరు జాబితాలో మీ పేరు ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి కోరారు,

- టీజీఐఐసీ రికార్డుల్లో పాత పేర్లు.. ఆర్ఓసీలో కొత్త అవతారాలు!
- కంపెనీ మారింది.. కానీ కీలకమైన కుర్చీలు మారలేదు!
- కిన్నెరలో ఆరుగురు.. వారిలో నలుగురు రూట్‌వెల్‌లోనూ డైరెక్టర్లు!
- టీజీఐఐసీ నిద్రమత్తుతో రూ.3.75 కోట్ల బ్యాంక్ రుణం కాజేసిన వైనం!
- కోట్ల రుణ మంజూరు వెనుక 'బ్యాంకర్ల' పాత్రపై '25 లక్ష'ల శాతం అనుమానాలు!
- 'ప్రజాజ్యోతి' లోతైన పరిశీలనలో వెలుగులోకి విస్తుపోయే నిజాలు!




2 లో...

# 'టీజీఐఐసీ' నిద్రమత్తు..

## 'కొత్తపల్లి' కుటుంబానికి లబ్ధి!

కొత్తగూడెం పారిశ్రామిక వాడలోని ప్లాట్ నంబర్ 17 (9,344 చదరపు మీటర్లు) చుట్టూ అల్లుకున్న 'కిన్నెర – రూట్‌వెల్' భూ మాయాజాలంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. చట్టబద్ధమైన సేల్ డీడ్ లేకపోవడం, టీజీఐఐసీ అనుమతులను తోసిరాజనడం, విద్యుత్, వ్యవసాయ శాఖల అభ్యంతరాల ముసుగులో రూ.3.75 కోట్ల బ్యాంక్ లోన్ పొందిన తీరుపై 'ప్రజాజ్యోతి' ఇప్పటికే విశ్లేషిస్తూ పలు కథనాలను ప్రచురించింది. అయితే, ఈ మొత్తం బినామీ వ్యవహారం వెనుక ఉన్న కంపెనీ డైరెక్టర్ల రహస్య మార్పులు, ఒకే కుటుంబం చేతుల్లోకి ప్రభుత్వ భూమి వెళ్లిన తీరును లోతుగా బేరీజు వేస్తే టీజీఐఐసీ అధికారుల ఘోర పర్యవేక్షణా లోపం, వారి నిద్రమత్తు కారణంగానే 'కొత్తపల్లి' కుటుంబానికి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి రూపంలో అనుచిత లబ్ధి చేకూరిందనే నిజం స్పష్టంగా బహిర్గతమవుతోందని పారిశ్రామిక వర్గాలు అంటున్నాయి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# అంగన్వాడి జాబ్ కోసం పాల్వంచలో యువ కార్పొరేటర్ రూ 2లక్షల డిమాండ్!



**డబ్బులు ఇస్తేనే జాబ్!**

**లేకపోతే మరొకరికి!**

**మధ్యవర్తి ద్వారా రాయబారం!**

**బాధితుల ద్వారా బయటపడిన కార్పొరేటర్ లంచ అవతారం!**

- **ప్రజా సమస్యను పరిష్కరించే కార్పొరేటరే ప్రజలకు సమస్యగా మారితే ఎలా?**

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 26 ,(ప్రజా జ్యోతి )** ప్రజా సమస్యలను పరిష్కరించే కార్పొరేటర్ ప్రజలకు సమస్యగా మారడంతో పాటు ఒక చిన్న అంగన్వాడి జాబ్ కోసం ఏకంగా ఒక్కసారే రెండు లక్షల లంచం అడిగిన పాల్వంచకు చెందిన కార్పొరేటర్ పై వస్తున్న ఆరోపణలు పట్టణంలో చర్చనీయాంసంగా మారింది, ఒక అంగన్వాడి పోస్ట్ కోసం సదరు కార్పొరేటర్ ఒక మధ్యవర్తి ద్వారా పోస్టు కోసం దర ఖాస్తు చేసుకున్న బాధితుల నుండి రాయబారం పంపి లంచ్ అవతారం ఎత్తిన కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పొరేటర్ కు చెందిన డివిజన్ ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు

మిగతా 2 లో...

# భద్రాద్రిలో ఎక్సయిజ్ శాఖ బాగోతం

▾ ఇద్దరు ఎక్సైజ్ శాఖ అధికారులపై వేటు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 26,(ప్రజా జ్యోతి )** భద్రాద్రి జిల్లా ఆబ్కారీ శాఖ అదుపుతప్పింది. స్మగ్లింగ్ కేసులో ఏకంగా న్యాయస్థానాన్ని, సొంత శాఖ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. ఫలితంగా తప్పు చేసిన ఇద్దరు అధికారులపై వేటుపడింది.! తప్పు కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పు చేసి ఎక్సైజ్ సీఐ అడ్డంగా బుక్కవ్వగా.. అతన్ని కాపాడేందుకు ప్రయత్నించి సూపరింటెండెంట్ అటాచ్‌మెంట్ వేటుకు గురయ్యారు. అసలు ఏం జరిగింది అంటే! భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మూడు వారాల క్రితం గంజాయి రవాణా చేస్తున్న ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. నిందితులకు ఎన్‌ఫోర్స్‌మెంట్

మిగతా 2 లో...



# కళకళలాడనున్న ఇల్లందు ఏరియా

◆ పూసపల్లి ఓసీకి అనుమతులు ◆ కొన్నేళ్ల ఉత్కంఠకు తెర.. పనులు ప్రారంభించడమే తరువాయి ◆ ఓబీ టెండర్ పూర్తి నిర్వహించి త్వరలో ఉత్పత్తి పనులకు శ్రీకారం ◆ ఇల్లందుకు సుమారుగా 14 ఏళ్ల భవిష్యత్తు ◆ డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్మికులు తిరిగి వచ్చేనా? ◆ సీఎండీ సంతకంతో కార్మికుల్లో ఆనందం.. ◆ త్వరలో శంకుస్థాపనకు అవకాశం

7 లో...

## అంగన్వాడి జాబ్ కోసం పాల్వంచలో యువ కార్పొరేటర్ రూ 2లక్షల డిమాండ్!

(మొదటి పేజీ తరువాయి...)

డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం, ఇది ఇలా ఉండగా సదరు కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇప్పటికే ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా లేఖ ద్వారా ఫిర్యాదు చేసినట్లు సమాచారం, కొత్తగూడెం కార్పొరేషన్ లో ఇలాంటి సంఘటనలు మరో కార్పొరేటర్ చేయకుండా కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ,వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజల కోరుతున్నారు, ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పొందాలంటే కార్పొరేటర్లే కాదు బడాబడా రాజకీయ నాయకులు కూడా దరఖాస్తుదారుల వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటున్నట్లు కూడా సమాచారం, అదేవిధంగా ఏ పోస్ట్ అయినా నోటిఫికేషన్ పడితే దానికి సంబంధించిన పై అధికారుల సైతం గొట్టు చప్పుడుగా దరఖాస్తుదారుల నుండి లంచాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి,రాను రాను వ్యవస్థ ఈ విధంగా మారిపోతుంటే ఇక పేదల కోసం ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందని ద్రాక్ష పండు మాదిరిగానే ఉంటుందా ?అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ నోటిఫికేషన్ ద్వారా అయినా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి పథకం వర్తించే విధంగా ప్రభుత్వం కఠిన ఆంక్షలు పెట్టి దరఖాస్తుదారులకు న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను పలువురు కోరుతున్నారు.

## భద్రాద్రి లో ఎక్సయిజ్ శాఖ బాగోతం

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులు పంచనామా నిర్వహించి భద్రాచలం అబ్కారీ అధికారులకు అప్పగించారు. అదే రోజు నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించాల్సి ఉంది. కానీ ఈ విషయంలో అక్కడి ఎక్సైజ్ సీఐ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇద్దరు నిందితులకు ఒక కానిస్టేబుల్‌ను ఎస్కార్ట్‌గా పెట్టి స్టేషన్‌లోనే ఒక రోజు ఉంచారు. ఇదే అదునుగా భావించిన ఇద్దరిలో ఒక నిందితుడు స్టేషన్ నుంచి సిబ్బంది కళ్లుగప్పి తప్పించుకుని పారిపోయాడు. నిందితుడి పరారీతో కంగారుపడిపోయిన ఎక్సైజ్ సీఐ ఈ విషయాన్ని.. ఎక్సైజ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇచ్చిన పంచనామాను మార్చి ఇద్దరు నిందితులను కాకుండా ఒకరినే పట్టుకున్నట్లుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలుస్తోంది. ఈ విషయం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దృష్టికి రావడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై రెండు వారాలపాటు విచారణ జరిపిన ఉన్నతాధికారులు భద్రాచలం ఎక్సైజ్ సీఐపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది. అంతేకాకుండా సీఐకి సహకరించిన సూపరింటెండెంట్‌పై అటాచ్‌మెంట్ వేటు వేశారని సమాచారం! ప్రస్తుతం జిల్లా అబ్కారీ అధికారి స్థానంలో గతంలో ఇక్కడ పనిచేసి ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లిన జానయ్యకు భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జి ఈఎస్‌గా బాధ్యతలు అప్పగిస్తూ అబ్కారీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా జిల్లా ఆబ్కారి శాఖలో పలుచోట్ల అవినీతి రాజ్యమేలుతున్నట్లుగా తెలుస్తోంది! గతంలో ఎంతోమంది అధికారులపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ చర్యలు శూన్యం. ఇక జిల్లా ఆబ్కారి అధికారి కార్యాలయానికి నిత్యం ఎంతోమంది బాధితులు తమ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. అదేవిధంగా కొన్ని కేసులలో పట్టుబడిన సీజ్డ్ ప్రాపర్టీలను సైతం కొందరు ఆ శాఖకు చెందిన వారే తప్పుదోవ పట్టించినట్లుగా విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం భద్రాచలంలో ఎదురైన ఘటన వెలుగులోకి రావడంతో ఈ విషయం బహిర్గతం అయింది. ఆ శాఖలో ఇలాంటి సంఘటనలు కోకోల్లలుగా జరిగినట్లుగా పుకార్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం జరిగిన ఈ ఘటన సంబంధిత అధికారులను వేటుకు గురి చేసింది.



- టీజీఐఐసీ రికార్డుల్లో పాత పేర్లు.. ఆర్ఓసీలో కొత్త అవతారాలు!
- కంపెనీ మారింది.. కానీ కీలకమైన కుర్చీలు మారలేదు!
- కిన్నెరలో ఆరుగురు.. వారిలో నలుగురు రూట్‌వెల్‌లోనూ డైరెక్టర్లు!
- టీజీఐఐసీ నిద్రమత్తుతో రూ.3.75 కోట్ల బ్యాంక్ రుణం కాజేసిన వైనం!
- కోట్ల రుణ మంజూరు వెనుక 'బ్యాంకర్ల' పాత్రపై '25 లక్ష'ల శాతం అనుమానాలు!
- 'ప్రజాజ్యోతి' లోతైన పరిశీలనలో వెలుగులోకి విస్తుపోయే నిజాలు!




# 'టీజీఐఐసీ' నిద్రమత్తు..

## 'కొత్తపల్లి' కుటుంబానికి లబ్ధి!

**కొత్తగూడెం పారిశ్రామిక వాడలోని ప్లాట్ నంబర్ 17 (9,344 చదరపు మీటర్లు) చుట్టూ అల్లుకున్న 'కిన్నెర – రూట్‌వెల్' భూ మాయాజాలంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. చట్టబద్ధమైన సేల్ డీడ్ లేకపోవడం, టీజీఐఐసీ అనుమతులను తోసిరాజనడం, విద్యుత్, వ్యవసాయ శాఖల అభ్యంతరాల ముసుగులో రూ.3.75 కోట్ల బ్యాంక్ లోన్ పొందిన తీరుపై 'ప్రజాజ్యోతి' ఇప్పటికే విశ్లేషిస్తూ పలు కథనాలను ప్రచురించింది. అయితే, ఈ మొత్తం బినామీ వ్యవహారం వెనుక ఉన్న కంపెనీ డైరెక్టర్ల రహస్య మార్పులు, ఒకే కుటుంబం చేతుల్లోకి ప్రభుత్వ భూమి వెళ్లిన తీరును లోతుగా బేరీజు వేస్తే టీజీఐఐసీ అధికారుల ఘోర పర్యవేక్షణా లోపం, వారి నిద్రమత్తు కారణంగానే 'కొత్తపల్లి' కుటుంబానికి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి రూపంలో అనుచిత లబ్ధి చేకూరిందనే నిజం స్పష్టంగా బహిర్గతమవుతోందని పారిశ్రామిక వర్గాలు అంటున్నాయి.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**టీజీఐఐసీలో పాత పేర్లు.. ఆర్ఓసీలో కొత్త అవతారాలు!**

1990లో ఏపీఐఐసీ ద్వారా కిన్నెర మార్బుల్స్‌కు స్థలం కేటాయించినప్పుడు రికార్డుల్లో శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిల పేర్లు బాధ్యులుగా ఉన్నాయి. 1995లోనే ఈ పరిశ్రమ మూతపడింది. 1/70 చట్టం అమల్లో ఉండటంతో గిరిజనేతర సంస్థ అయిన కిన్నెరకు ఎలాంటి సేల్ డీడ్ అమలు కాలేదు. ఇప్పటికీ టీజీఐఐసీ రికార్డుల్లో ఆ పాత పేర్లే కొనసాగుతున్నాయి. అయితే 25 ఏళ్ల తర్వాత తిరిగి కోర్టు ఆదేశాలతో ప్రారంభమైన ఈ కంపెనీలో అధికారిక అనుమతులు లేకుండానే పలు మార్పులు జరిగాయి. ప్రస్తుతం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్ఓసీ) రికార్డులను పరిశీలిస్తే కిన్నెర మార్బుల్స్ డైరెక్టర్లుగా వేణుగోపాల్‌రెడ్డి, కొత్తపల్లి.నరసింహారావు, సారపాక. రామచంద్రయ్య, కొత్తపల్లి. సీతామహాలక్ష్మి, కొత్తపల్లి. రామచైతన్య, కొత్తపల్లి. నాగమౌనిక అనే ఆరుగురి పేర్లు కొత్తగా చేరాయి. ప్రభుత్వ స్థలంలో నడిచే పరిశ్రమలో ఈ మార్పులు జరుగుతున్నా అధికారులకు సమాచారం లేకపోవడం టీజీఐఐసీ నిద్రమత్తుకు నిదర్శనంగా నిలుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కిన్నెరలో ఆరుగురు.. రూట్‌వెల్‌లోకి నలుగురు!**

ఇక పోతే రూట్‌వెల్ ఆగ్రో వెట్ డైరెక్టర్ల జాబితాను పరిశీలిస్తే కొత్తపల్లి. నరసింహారావు, కొత్తపల్లి. సీతామహాలక్ష్మి, కొత్తపల్లి. రామచైతన్య, కొత్తపల్లి. నాగమౌనిక అనే నలుగురు అందులోనూ ఉన్నారు. దీంతో కిన్నెర మార్బుల్స్‌లో కొత్తగా చేరిన ఆరుగురిలో, ఏకంగా నలుగురు ఒకే ఈ 'కొత్తపల్లి' కుటుంబానికి చెందినవారు కావడం, వారే రూట్‌వెల్ సంస్థను నడిపిస్తుండటం స్పష్టమవుతోంది. అయితే కిన్నెర ప్రాంగణం రూట్‌వెల్ వినియోగంలోకి రావడం, రెండు సంస్థల్లోనూ ఒకే కుటుంబం చక్రం తిప్పడం సంబంధిత యంత్రాంగం అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆడిన నాటకమేనని పత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

**దొంగ 'అబ్సల్యూట్ ఓనర్'.. రూ. 3.75 కోట్ల రుణం!**

అసలు సేల్ డీడ్ లేని భూమిపై కిన్నెర సంస్థలో అక్రమంగా చేరిన సారపాక. రామచంద్రయ్య తమను తాను 'అబ్సల్యూట్ ఓనర్'గా పేర్కొంటూ.. కొత్తపల్లి కుటుంబీకుల రూట్‌వెల్ కంపెనీకి ప్రైవేట్ రెంటల్ అగ్రిమెంట్ రాసిచ్చారు. ఆ అయితే ఈ భూమిపై సబ్‌లీజులు చెల్లవని టీజీఐఐసీ స్పష్టమైన ఉత్తర్వులు ఉన్నాయి. ఇక అటువంటి నిభందనలు ఉన్నాప్పటికి ఇక్కడ ఇంకా రూట్‌వెల్ కార్యకలాపాలు సాగుతూనే ఉన్నాయి. దీంతో జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సెంటర్ (DIC) అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతోంది. దీనికి తోడు, ల్యాబ్ పరికరాలు లేకున్నా వ్యవసాయ శాఖ లైసెన్సులు ఇవ్వడం, విద్యుత్ శాఖ 3–ఫేజ్ కరెంట్ మీటర్ మంజూరు చేయడం యంత్రాంగం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇక ఏ శాఖ నుంచి కూడా చట్టబద్ధమైన అనుమతులు లేని అక్రమ ప్రాంగణాన్ని ఆధారంగా చూపి రూట్‌వెల్ సంస్థ ఏకంగా రూ.3.75 కోట్ల బ్యాంకు రుణం పొందిన తీరు చూస్తుంటే.. ఈ రుణ మంజూరు వెనుక బ్యాంకింగ్ అధికారుల పాత్రపై '25 లక్ష'ల శాతం అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**సమగ్ర విచారణ జరిపి ప్లాట్‌ను సీజ్ చేయాలి!**

ప్రభుత్వ పారిశ్రామిక భూమి కేటాయింపు లక్ష్యానికి విరుద్ధంగా ఇతరుల చేతుల్లోకి మారిన వేళ అధికారులు కేవలం నోటీసులతో కాలయాపన చేయకూడదని ప్రజాసంఘాలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి ప్రతి లావాదేవీపై సమగ్ర విచారణ జరిపించాలని, విచారణ పూర్తయ్యే వరకు ప్లాట్ నంబర్ 17 ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేయాలని కోరుతున్నారు. తప్పుడు పత్రాలతో బ్యాంకర్లను ఏమార్చి కోట్ల రుణాలు పొందిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన కేటాయింపును రద్దు చేసి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### అసలు ఆ పాత డైరెక్టర్లు ఏమయ్యారు?

1990లో అప్పటి ఏపీఐఐసీ (ప్రస్తుత టీజీఐఐసీ) ప్లాట్ కేటాయింపులు చేసినప్పుడు ఒప్పంద పత్రాలపై అధికారిక బాధ్యులుగా ఉన్న శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు ఇప్పుడు ఏమయ్యారనేదే ప్రధాన ప్రశ్నగా మారింది. టీజీఐఐసీ అధికారిక రికార్డుల్లో నేటికీ వారి పేర్లే కొనసాగుతుండగా, 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వారి స్థానంలోకి 'కొత్తపల్లి' కుటుంబ సభ్యులు ఎలా ప్రవేశించారనేది మిస్టరీగా మారింది. అసలు కేటాయింపుదారులైన ఆ పాత డైరెక్టర్లు తమ హక్కులను వదులుకున్నారా? లేక వారి పేరిట ఉన్న పత్రాలను ఆసరాగా చేసుకుని ఈ కొత్త వ్యక్తులు ప్రైవేట్ ఒప్పందాలకు తెరలేపారా? ప్రభుత్వ సంస్థకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అధికారిక బదిలీ జరగకుండానే ఆర్ఓసీ రికార్డుల్లో పేర్లు మారడం వెనుక ఏమైనా లోపాయికారీ లావాదేవీలు జరిగాయా అన్న కోణంలో ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపితే తప్ప ఈ పాత డైరెక్టర్ల మాయాజాలం వెనుక ఉన్న అసలు సూత్రధారులు వెలుగులోకి రారు.

# పాల్వంచలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

- శాంతి ప్రద్రర్శన లో పాల్గొన్న వందలాది ముస్లిం సోదరులు
- ప్రద్రర్శనలో పాల్గొన్న కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా
- మహమ్మద్ ప్రవక్త ఆధ్యాత్మిక నాయకుడే కాదు సమాజ నిర్మాత
- ప్రవక్త బోధనలు ముస్లింలకే కాదు సర్వ మానవాళి అందరికీ వర్తిస్తాయి






**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 26, (ప్రజా జ్యోతి)** మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా బుధవారం పట్టణ పరిధి లోగల అబ్దుల్ కలాం టవర్ కు సమీపంలో ఉన్న జామే మసీద్ లో మిలాదున్నభి వేడుకలు మార్కజి ఆహేలే సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం రాత్రి మజీదులో ముస్లిం సోదరులు జాగరణ చేసి, ప్రత్యేక నమాజ్ చేశారు. పట్టణం లో ఉన్న పలు మజీద్ లకు చెందిన ముస్లింలు ప్రధాన మజీదైన జామే మజీద్ కు చేరుకొని, ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో సుమారు పది కిలో మీటర్ల మేరకు జులుసే మొహమ్మది (శాంతి ప్రదర్శన) నిర్వహించారు. జామే మజీద్ మౌలానా సర్ఫరాజ్ ఆలం ఖాద్రి ఆధ్వర్యంలో, జామే మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్ ఉల్ హుస్సేన్, ఇబ్రహిం కురేషి ల నేత్రుత్వంలో భారీ శాంతి ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామే మజీద్ నుండి ప్రారంభ మైన శాంతి ప్రదర్శన శాస్త్రీ రోడ్డు, అప్సరా సెంటర్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్, బస్టాండ్, బీసీఎం రోడ్, అంబేద్కర్ సెంటర్, కిన్నెరసాని రోడ్, నటరాజ్ సెంటర్ ల మీదుగా ప్రదర్శన తిరిగి జామే మజీద్ కు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద జామే మజీద్ కమిటీ అధ్యక్షులు ఫయాజ్ మాట్లాడుతూ ఆ నాడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, మెసులు కుంటూ, వక్రమార్గన వెళుతున్న ఎందరినో సక్రమార్గన నడిపించిన ధీశాలి ప్రవక్త అన్నారు. బానిసను సోదరుడిగా చూడమని, వారిని విముక్తి చేయటం గొప్ప పుణ్య మని ప్రవక్త బోదించారన్నారు. మొహమ్మద్ ప్రవక్త కేవలం ఆధ్యాత్మిక నాయకుడే కాదు, సమాజ నిర్మాత కూడ అన్నారు. అంతే కాకుండా భిన్న మతాలు, వర్గాలు కలిసి కట్టుగా జీవించగలరని ఆయన ఆచరణలో నిరూపించ గలిగారన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సమాజానికి చేసిన బోధనలు కేవలం ముస్లింలకే పరిమితం కావని, అవి సర్వ మానవళి అందరికి వర్తిస్థాయన్నారు. మానవళి విమోచకుడిగా, న్యాయం, సమానత్వం, దయ, కరుణలకు ప్రతి రూపంగా ప్రవక్త 1500 సంవత్సరాల క్రితం జన్మించారన్నారు. మానవులందరు దేవుని దృష్టిలో సమానులే, ఎవరికీ, ఎవరిపై ఎలాంటి అదిఖ్యత లేదని నిరూపించిన వ్యక్తి ప్రవక్త అన్నారు. అయన యుద్ధాన్ని కాకుండా, శాంతిని ప్రొచాహించే వారన్నారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త ఆశయాలు ప్రతి ఒక్క సోదరుని లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా అయన ముస్లిం సోదరులకు మీలాదున్నబి శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమం లో మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖురేషి, వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షలు ఎం డి. జైనుల్లా బుద్దీన్, కమిటీ భాద్యులు ఎండి అక్బర్, రహీం, మౌలానా, మస్తాన్, ఫక్రు లతో పాటు పలు మసీదులకు చెందిన మౌజన్లు, ఇమాములు, ముస్లిం యూత్ నాయకు లు, పాత పాల్వంచ కు ముస్లిం సోదరు లు పాల్గొన్నారు. పట్టణంలో శాంతి ప్ర దర్శన సాఫీ గా సాగేందుకు సహకరించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి కమిటీ కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జామే మజీద్ అవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కేరళ ఓనం పండుగ వేళ

- పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు
- అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 26 ,(ప్రజా జ్యోతి )** కేరళ రాష్ట్రంలో చింగం (ఆగష్టు – సెప్టెంబర్) అనే మలయాళ నెలలో జరుపుకునే పర్వదినమైన ఓనం పండుగ సందర్భంగా పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి బృందావనం నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, గణపతి హోమం వంటి పూజలు చేశారు. పూజల్లో పాల్వచ డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 108 సేవలను సద్వినియోగం చేసుకోండి



**ఆళ్ళపల్లి,ఆగస్టు26(ప్రజా జ్యోతి )** అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే 108 అంబులెన్స్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ సూచించారు. ఆళ్ళపల్లి కేంద్రంలోని 108 అం బులెన్స్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ సతీష్తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని అత్యవసర పరికరా లు, మందులు, ఆక్సిజన్‌తో పా టు రికార్డులను పరిశీలించారు. విధుల్లో ఉన్న ఈఎంటీ భాగ్యమ్మ, పైలెట్ శ్రీహర్షలకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108కు సమాచారం అందించి వేగవంతమైన వైద్య సేవలు పొందాలని నజీరుద్దీన్ కోరారు.

## ప్రేమ పేరుతో మోసం చేశాడంటూ యువతి ఫిర్యాదు

- పెళ్లి చేసుకుంటానని నమ్మించి మూడేళ్లుగా సన్నిహితంగా ఉన్నాడని ఆరోపణ



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):** పెళ్లి చేసుకుంటానని నమ్మించి ప్రేమ పేరుతో మూడేళ్లుగా తనను మోసం చేశాడని ఆరోపిస్తూ ఓ యువతి బూర్గంపహాడ్ పోలీసులను ఆశ్రయించింది. మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.యువతి ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం..బూర్గంపహాడ్‌కు చెందిన సాయి కుమార్‌కు గతంలోనే వివాహం జరిగింది.అయితే తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చి తనను వివాహం చేసుకుంటానని నమ్మించ డం తో గత మూడేళ్లుగా తనతో సన్నిహితంగా ఉన్నాడని ఆమె ఆరోపించింది. ఈ క్రమంలో తాను గర్భవతినయ్యానని, ప్రస్తుతం పెళ్లి చేసుకునే విషయంలో సా యి కుమార్ వెనుకడుగు వేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది.సాయి కుమార్ ప్రస్తుతం ఢిల్లీలో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు యువతి తెలిపింది. ఈ నేపథ్యంలో బూర్గంపహాడ్ ఎస్సీ కాలనీలో అతడిని యువతి నిలదీయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తనను వివాహం చేసుకుని న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేసింది.తనను పెళ్లి చేసుకుంటానని న మ్మించి మోసం చేశాడని, ప్రస్తుతం పెళ్లికి నిరాకరిస్తున్నాడని యువతి పోలీసులకు వివరించింది.ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. యువతి చేసిన ఆరోపణలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు పేర్కొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ ను అమలు చేయాలి




**ఇల్లందు, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా అంబేద్కర్ అభయహస్తాన్ని వెంటనే అమలు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ మాటా ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం రూ. 12 లక్షలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహల్ సమాదానం చెప్పాలని డిమాండి చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ పథకానికి సంబంధించి నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సుమారుగా 3 ఏళ్ళు కావస్తున్న దళితుల అభివృద్ధికి సహకరించలేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ అభయ హస్తం నిధులు కేటాయించని పక్షంలో రాష్ట్రంలోనే 33 జిల్లాలలో నిరసన దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా మునుగులేటి వీరస్యామి మాదిగ, రాష్ట్ర కార్యదర్శిగా మంద కుమార్ లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ కొండ్రు రాంబాబు, నాయకులు చిర్ర ఉపేందర్, రాజలింగం, రవి తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మహమ్మద్ ప్రవక్త బోధన

- మిలాద్ ఉన్ నబి సందర్భంగా మహా అన్నదానం

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 26, (ప్రజా జ్యోతి )** ప్రేమ, శాంతి, సోదరభావం, మానవసేవ అనే మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని చాటుతూ మిలాద్ ఉన్ నబి సందర్భంగా పాల్వంచలో మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజీద్ ఖురేషి అధ్యక్షతన పాల్వంచ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాల్వంచ ఎస్సై తోట నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రవక్త బోధనలు మానవాళికి ఆదర్శమని ,ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని అన్నారు, అనంతరం మాజిద్ ఖురేషీ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా మహమ్మద్ ప్రవక్త బోధనలను సమాజానికి చేరువ చేయవచ్చన్నారు. కులమతాలకు అతీతంగా పరస్పర ప్రేమ, సోదరభావంతో జీవించాలనే సందేశంతో అన్నదానం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ యూత్ సభ్యులు కలీం, ఖాసిం బాబా, మజహర్, ఉస్మాన్ ఖాన్, హలీల్ ఉరేషి, ఆరిఫ్, హలీల్ మౌలానా, జూపల్లి దుర్గాప్రసాద్,సంగ్లో త్ రంజిత్ ,అమీర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన సహృదయ సేవా ఫౌండేషన్



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ ఆపరేషన్ అవసరమైన యువకుడి కుటుంబానికి సహృదయ సేవా ఫౌండేషన్ అండగా నిలిచింది. బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన పాండవుల మహేష్ వ్యక్తిగత పనుల నిమిత్తం నల్గొండకు వెళ్లిన సమయంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.మహేష్ కు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు తలకు తీవ్ర గాయాలు కావడంతో బ్రెయిన్ ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఉందని తెలుపగా ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి వైద్య ఖర్చుల భారం మరింత పెరిగింది. అత్యవసర చికిత్స అవసరమైన పరిస్థితుల్లో ఆర్థిక సాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న సహృదయ సేవా ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించారు.ఫౌండేషన్ చైర్మన్ సునీత ఆధ్వర్యంలో సభ్యులు మహేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చారు. వైద్య చికిత్సకు తమవంతు సహకారంగా ఫోన్ పే ద్వారా రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రమాద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి, చికిత్సకు అవసరమైన ఆర్థిక సహకారం అందించినందుకు మహేష్ కుటుంబ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్ సునీతతో పాటు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.మహేష్కు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి బయటపడేలా మరింత మంది దాతలు, సేవా సంస్థలు ముందుకొచ్చి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఫౌండేషన్ సభ్యులు అందించిన సహకారాన్ని పలువురు అభినందించారు.

## ఘనంగా ఆదివాసీ సంఘం 9వ మహాసభ





**చర్ల, ఆగస్టు 26:(ప్రజా జ్యోతి):** ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని సవరించేందుకు లేదా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కా రం పుల్లయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.చర్ల మండలంలోని బీఎస్ రామయ్య భవన్ లో బుధవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం 9వ మండల మహాసభ నిర్వహించారు. ముందుగా సంఘం జెండాను ఆవిష్కరించి, కొమురం భీమ్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వరదల వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన మహాసభలో కారం పుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమలుకు ఎలాంటి విఘాతం కలిగించరాదని, 1/70 చట్టాన్ని సవరించాలని గిరిజనేతరులు దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని హక్కులన్నీ ఆదివాసీలకే చెం దేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. జీవో నంబర్ 3 ను కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాం డ్ చేశారు. ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు 2006 అటవీ హక్కుల గు ర్తింపు చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. చర్ల మండలంలోని అనేక ఆదివాసీ గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు మచ్చా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందేల చంటి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కారం నరేష్, నాయకులు వర్మ, సోడి నాగేశ్వరావు, కనితి రామారావు, కాక రాజు, శ్యామల రాజేష్, శ్యామల వినోద్, అర్జున్, శ్యామల కాంతారావు, వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రాజు, రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఆదివాసీల పరువును బజారుకు ఈడ్చకండి

- వ్యక్తిగత విమర్శలు మానుకోండి
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టండి
- ఎమ్మెల్యే పాయం, మాజీ ఎమ్మెల్యే రేగాలకు తుడుందెబ్బ హితవు



**మణుగూరు, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** పినపాక నియోజకవర్గంలో తాజా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరస్పరం చేసుకుంటున్న వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు, దూషణలను తక్షణమే నిలిపివేయాలని, ఆదివాసీల పరువును బజారుకు ఈడ్చకండని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇద్దరూ ఆదివాసీ సమాజానికి చెందిన నాయకులై ఉండి, ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకుంటూ కార్యకర్తలను, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన ఈ ఇద్దరు నాయకులను పినపాక ప్రజలు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేలుగా గెలిపించి గౌరవించారని, ఆ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అదే సమయంలో నియోజకవర్గంలో ఇంకా ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారంపై దృష్టి సారించాల్సిన నాయకులు వ్యక్తిగత ఆరోపణలతో కాలం గడపడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు, ఆదివాసీల భూ హక్కులు, ఉపాధి, విద్య, వైద్యం, అభివృద్ధి అంశాలపై చర్చ జరగాలని సూచించారు. అంతేకానీ ఆదివాసీల పరువును బజారుకు ఈడ్చకండని అలెం కోటి ఘాటుగా హెచ్చరించారు. ఒకరి తర్వాత ఒకరు ప్రెస్‌మీట్లు పెట్టుకుని పరస్పరం విమర్శలు చేసుకోవడం ద్వారా ఆదివాసీ సమాజాన్ని చులకన చేసే పరిస్థితి తీసుకురావొద్దన్నారు. రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ వాటిని ప్రజా సమస్యల పరిష్కారానికి అడ్డంకిగా మార్చడం సమంజసం కాదన్నారు. ఎవరిపై ఎలాంటి అభియోగాలున్నా వాటిని పరిశీలించడానికి న్యాయస్థానాలు, విచారణ సంస్థలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై ఎవరు నిజాయితీగా పనిచేస్తారో ప్రజలే తుది తీర్పు ఇస్తారని చెప్పారు. పినపాక ప్రజలు ఎంతో చైతన్యవంతులని, ప్రజాప్రతినిధుల ప్రతి కదలికను నిశితంగా గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా నేతలు వ్యక్తిగత ఆరోపణలకు ఫుల్‌స్టాప్ పెట్టి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా కొట్టే ప్రదీప్ ఏకగ్రీవం



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొట్టే ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులు ప్రదీప్ ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడు కొట్టే ప్రదీప్ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను సంఘం ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై నిరంతరం పోరాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రదీప్ పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలి

- మొహమ్మద్ ఆదాం, మిరియాల చింటూ



**ఆళ్ళపల్లి,ఆగస్టు26 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావును విమర్శించడం కాకుండా ఎన్నికల హామీల అమలుపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని టీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆదాం, నాయకుడు మిరియాల చింటూ డిమాండ్ చేశారు. బుధవారం ఆళ్ళపల్లిలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రేగా కాంతారావుపై తప్పుడు ఆరోపణలు, కేసులతో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమ ఆస్తులు ఉంటే ఆధారాలతో నిరూపించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఆసరా పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, ఆగస్టు 26 :(ప్రజా జ్యోతి):** ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఇచ్చిన హామీలతో మోసం చేస్తోందని ఆయన విమర్శించారు.ఆగస్టు 15 నుంచి వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. పెన్షన్ల కోసం ప్రజలు మీ సేవా కేంద్రాలు, ఎంఆర్ఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అయినప్పటికీ పెన్షన్లు అందక ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వృద్ధులను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.జూన్ 2న లక్షా 50 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని తాతారావు ఆరోపించారు. గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి రూ.3.40 లక్షలు మాత్రమే అందించడంతో లబ్ధిదారులు అప్పుల పాలయ్యారని అన్నారు.విద్యార్థులకు స్వయం ఉపాధి కోసం రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి, మీ సేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించిన అనంతరం పథకాన్ని రద్దు చేశారని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కొనసాగించకుండా పేద మహిళలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, తులం బంగారం వంటి హామీలు కూడా అమలు కాలేదన్నారు.రైతు కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల రైతు బీమా పథకానికి సంబంధించిన ప్రీమియం చెల్లింపులు కూడా ప్రభుత్వం చేయలేదని తాతారావు అన్నారు. ఈ సమయంలో రైతు మరణిస్తే అతని కుటుంబ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతు భరోసా పూర్తిస్థాయిలో అందడం లేదని, రైతు రుణమాఫీ అందరికీ జరగలేదని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదని విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి రూ.3,600 అందడం లేదని, వృద్ధులకు పెన్షన్లు, ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ అందడం లేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును విస్మరించిందని విమర్శించారు.ముఖ్యమంత్రి విదేశీ పర్యటనల్లో, మంత్రులు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో నిమగ్నమై ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని తాతారావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుంచి ఏడు రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాటి అమలులో వైఫల్యాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని దొడ్డి తాతారావు అన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- తేగడ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ



చర్ల, ఆగస్టు 26: (ప్రజా జ్యోతి): తేగడ గ్రామానికి చెందిన పొన్నపు సంతోష్‌కుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాకాలపాటి సత్యనారాయణరాజు మిత్రుల ఆధ్వర్యంలో చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమురం భీం–శబరి బాలికా విద్యార్థి నిలయంలో విద్యార్థులకు భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తేగడ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని కోరారు. విద్యతోనే వ్యక్తి, కుటుంబం అభివృద్ధి సాధ్యమవుతుందని, కుటుంబంలో ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి స్థిరపడినా ఆ ప్రభావం మొత్తం కుటుంబంపై ఉంటుందని అన్నారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనవాసీ జిల్లా సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కొమురం భీం సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, తేగడ ఉపసర్పంచ్ రాంప్రసాద్, పాకాలపాటి సత్యనారాయణరాజు, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి, యాసం వెంకటేశ్వర్లు, అంబోజి సతీష్, రామకృష్ణ, మామిడి రాజు, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత పోలీస్ కోచింగ్

- ఎస్ఐ సురేష్



పినపాక, ఆగస్టు 26(ప్రజాజ్యోతి) పినపాక మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి కల్పించనున్నట్లు ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్ తెలిపారు. పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్ ఐపీఎస్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేసి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని ఎస్సై సురేష్ సూచించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు సెప్టెంబర్ 6న మణుగూరులో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత రెసిడెన్షియల్ సౌకర్యం కల్పించి పోలీస్ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా సిద్ధం చేయనున్నట్లు ఎస్సై సురేష్ వెల్లడించారు. పినపాక మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సేవాభావంతో ప్రవక్త జన్మదిన వేడుకలు

- మానవత్వమే మహమ్మద్ ప్రవక్త బోధనల సారాంశమన్న ముస్లిం సోదరులు

అశ్వాపురం, అగస్ట్ 26,(ప్రజాజ్యోతి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మంచికంటినగర్‌లోని ఆరిపా రోస్సి రీమా వృద్ధాశ్రమంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. అశ్వాపురం జామా మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ శబ్బార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై వృద్ధులతో ఆత్మీయంగా గడిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, పాలు, బ్రెడ్ తదితర ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. వృద్ధుల ఆరోగ్యం, వారి అవసరాలను తెలుసుకుని వారితో కొంతసేపు ఆప్యాయంగా మాట్లాడారు. వృద్ధులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో వృద్ధులు గౌరవంగా జీవించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ శబ్బార్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మానవాళికి శాంతి, ప్రేమ, సోదరభావం, దయ, కరుణ, సేవా మార్గాలను బోధించారని తెలిపారు. ప్రవక్త సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, కులమతాలకు అతీతంగా తోటి మనుషుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని సూచించారు. పేదలు, వృద్ధులు, అనాథలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ద్వారా మానవత్వాన్ని చాటాలని అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనల్లో దానధర్మాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. మనకు ఉన్నదానిలో కొంత భాగాన్ని అవసరమైన వారికి అందించడం ద్వారా సమాజంలో పరస్పర సహకారం, సోదరభావం పెరుగుతాయని తెలిపారు. కేవలం పండుగలు, వేడుకల సమయంలోనే కాకుండా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు సహాయం చేయాలని కోరారు. వృద్ధాశ్రమంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా వృద్ధుల ముఖాల్లో ఆనందం కనిపించిందని నిర్వాహకులు తెలిపారు. కుటుంబాలకు దూరంగా వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి పండుగ సందర్భాల్లో ఆప్యాయతను పంచడం ఎంతో అవసరమని అన్నారు. వారికి అవసరమైన ఆహారం, మందులు, దుస్తులు తదితరాలను అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. మతపరమైన వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సేవ, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరిస్తే సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులను గుర్తు చేసుకుని వారి మధ్యకు వచ్చి పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ మునీర్, ఎండీ అమర్, షేక్ చాంద్ పాషా, సయ్యద్ యాకుబ్ అలీ, షేక్ హుస్సేన్ అలీ, షేక్ సాదిక్ పాషా, షేక్ అంజాత్, షేక్ అన్సారీతో పాటు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. వృద్ధులకు ఆహార పదార్థాలు అందించి, వారితో ఆత్మీయంగా మాట్లాడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## కోయగూడెం OC-III సింగరేణికి కేటాయింపుపై సానుకూల స్పందన





ఇల్లందు, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) కోయగూడెం OC–III సింగరేణికి కేటాయింపుపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్‌కెయంఎస్–బియంఎస్) వైస్ ప్రెసిడెంట్ నాయని సైదులు, సెక్రటరీ లీలా కృష్ణ, జాయింట్ సెక్రటరీ బాలాజీ, దశరథ్, ప్రదీప్, ప్రవీణ్, నాగేశ్వరరావు లు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడు తూ తమ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి దేశపత్రం ఇవ్వడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గతంలో సింగరేణి యాజమాన్యాన్ని వేలం ప్రక్రియలో పాల్గొనకుండా చేసి కోయగూడెం OC–III బ్లాకును ప్రైవేట్ సంస్థకు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు అక్కడ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని, తమ యూనియన్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుత కేటాయింపును సమీక్షించి, చట్టపరమైన విధానాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకొని కోయగూడెం OC–III ని సింగరేణికి కేటాయించాలని కోరిందన్నారు. సింగరేణి ప్రయోజనాలు, కార్మికుల ఉద్యోగ భద్రత, ఇల్లందు ప్రాంత అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. తమ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకొని స్పందించిన కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరుముడి - మూవీ థియేటర్ లో పాము కలకలం

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) కొత్తగూడెంలోని ఓ థియేటర్లో ఇరుముడి సినిమా ప్రదర్శిస్తుండగా బుధవారం పాము ఒక్కసారిగా ప్రత్యక్షమైంది, దీనిని గమనించిన ప్రేక్షకులు భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు, ప్రేక్షకులు హడావుడి చూసిన థియేటర్ యాజమాన్యం వారు కొద్దిసేపు సినిమాను నిలిపివేశారు, అనంతరం పామును చంపడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది , సినిమా హాలు పూర్తిగా నిండిపోవడంతో ప్రేక్షకుల్లో భయాందోళన నెలకొంది , అనుకోని సంఘటన ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదంటూ యాజమాన్యంపై ప్రేక్షకులు మండిపడ్డారు.

## మానవ సేవే మదర్ థెరిసాకు ఘన నివాళి

- అశ్వాపురం ఆశ్రమంలో జయంతి వేడుకలు.. పేదలు, నిరాశ్రయుల సేవకు పిలుపు



అశ్వాపురం, ఆగస్టు 26:(ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని మదర్ థెరిసా ఆశ్రమంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. చెట్టి సురేష్ మాట్లాడుతూ పేదలు, అనాథలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మదర్ థెరిసా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కుల, మతాలకు అతీతంగా మానవ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆమె సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ మార్గ, సిస్టర్ మినోతి, కరకపల్లి దేవిడ్, షేక్ షారుక్, ఉండేటి రాజేష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయంలో గిరిజన బాలుడికి రక్తదానం

- 29వసారి రక్తదానం చేసి మానవత్వం చాటిన గద్దల రామకృష్ణ

అశ్వాపురం, అగస్ట్ 26, ప్రజాజ్యోతి అశ్వాపురం మండలానికి చెందిన గిరిజన బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉండగా, అతడి ప్రాణాలను కాపాడేందుకు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తాన్ని అందించడం ద్వారా బాలుడికి అండగా నిలిచారు. ఇప్పటికే రామకృష్ణ 29 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడేందుకు తనవంతు సహాయం అందించారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి తనకు సాధ్యమైనంత సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. గిరిజన బాలుడి పరిస్థితి తెలుసుకున్న వెంటనే స్పందించి రక్తదానం చేయడం పట్ల స్థానికులు, కుటుంబ సభ్యులు రామకృష్ణను అభినందించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లేనని, యువత కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు.



## సాంకేతిక లోపంతో రేషన్ లబ్ధిదారుల అవస్థలు



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో సర్వర్ మొరాయించడంతో ఇరవెండి గ్రామ పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ బియ్యం పంపిణీకి ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని అధికారులు పేర్కొనడంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది.సర్వర్ పనిచేయకపోవడంతో రేషన్ షాపుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు వెంటనే బూర్గంపహాడ్ డిప్యూటీ తహసీల్దార్‌ను గ్రామానికి పిలిపించి రేషన్ షాపు వద్ద నెలకొన్న పరిస్థితిని పరిశీలింపజేశారు.సర్వర్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులందరికీ రేషన్ బియ్యం అందేలా గడువు పొడిగించేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి బియ్యం అందే వరకు పంపిణీ ప్రక్రియను కొనసాగించాలని సర్పంచ్, ఉప సర్పంచ్ అధికారులను కోరారు.

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా సంజయ్

- ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ ఏకగ్రీవ ఎన్నిక



**ములకలపల్లి ఆగస్టు 26, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో బుధవారం ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహించారు. విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శనగవరపు సంజయ్, ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ ప్రశాంత్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎనిగళ్ల నాగచైతన్య, కత్రి దాసు, తాటిపర్తి వంశీ, గట్టిగోర్ల మనోజ్, చల్లా రాకేష్, దేవళ్ల దీపక్, నకిరికంటి శరత్ కళ్యాణ్, మిడి యం మనోహర్, మంగం శేఖర్, సున్నం జీవన్, రేసు సాంబ, బాదావత్ ధనుంజయ్, రింగు రాకేష్, పాలకుర్తి రిషి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంజయ్, ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. మండలంలో గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులను చైతన్యపరుస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో దాసు, మనోహర్, వంశీ, మనోజ్, శరత్, శేఖర్, జీవన్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో గ్రామ సభలు

- ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు అవగాహన
- 27న గ్రామ సభలు నిర్వహించాలి తహసీల్దార్ స్వర్ణ



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆగస్టు 27న గ్రామ సభలు నిర్వహించాలని తహసీల్దార్ స్వర్ణ సూచించారు. సంబంధిత గ్రామ పంచాయతీ భవనాల్లో గ్రామ సభలు నిర్వహించి, బూత్ స్థాయి అధికారులు పాల్గొనేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సభల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్ల పేర్లను బూత్ స్థాయి అధికారి గట్టిగా చదివి వినిపించడంతో పాటు, జాబితాలో పేరు నమోదు కాని భారతీయ పౌరుల వివరాలను పరిశీలించాలని సూచించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే అర్హులైన భారతీయ పౌరులు ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకునేందుకు ఫారం–6తో పాటు ప్రకటన పత్రం, అవసరమైన పత్రాలు సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలన్నారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పులు లేదా వ్యత్యాసాలు ఉంటే ఫారం–8తో పాటు ప్రకటన పత్రం, ఆధార పత్రాలు సమర్పించే విధానాన్ని వివరించాలని తెలిపారు. అలాగే జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ అర్హత లేని వ్యక్తులను గుర్తించి, అభ్యంతరం తెలిపే వ్యక్తి అదే నియోజకవర్గానికి చెందిన ఓటరై ఉండాలని, ఫారం–7తో పాటు ప్రకటన పత్రం సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. 2026 ఓటర్ల జాబితాలో నమోదు కాని ఓటర్ల నమోదుకు అవసరమైన పత్రాలు, 2026 ఓటర్ల జాబితాలో ఉన్న తప్పుల సవరణకు అవసరమైన ఆధార పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అభ్యర్థనలు, అభ్యంతరాలు దాఖలు చేసే కాలంలో భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు, అవసరమైన పత్రాలపై చర్చించాలని తెలిపారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన ఇతర అంశాలపై కూడా గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ స్వర్ణ పేర్కొన్నారు. గ్రామ సభల కార్యకలాపాలకు సంబంధించిన ఛాయాచిత్రాలను బూత్ స్థాయి అధికారి రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## తన్నీరు నాగేశ్వరరావును పరామర్శించిన మువ్వా విజయ్‌బాబు



**ములకలపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి ):** మండలంలోని చాపరాలపల్లి గ్రామపంచాయతీకి చెందిన తన్నీరు నాగేశ్వరరావును ఇరిగేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి బుధవారం పరామర్శించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన నాగేశ్వరరావు ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన నివాసానికి చేరుకున్న మువ్వా విజయ్‌బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు. మెరుగైన వైద్యం, ఇతర సహాయం అవసరమైనా అండగా ఉంటామని కుటుం బ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జహీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నాగళ్ల వెంకటేశ్వరరావు, గాదె తిరుపతిరెడ్డి, నల్లమోతు జగదీష్, సురభి రాజేష్, పాలకుర్తి సుమిత్, మాచినేని మునేశ్వరరావు, నున్నా జగదీష్, బాల అప్పారావు, బానోత్ జ్యోతి, తన్నీరు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగార్థులకు అశ్వారావు పేట పోలీస్ శాఖ శుభవార్త

- ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించిన ఎస్ఐ యయాతి రాజు



**అశ్వారాపేట ప్రజా జ్యోతి ఆగస్టు 26:** పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేయాలనే పట్టుదలతో శ్రమిస్తున్న నిరుద్యోగ యువతీ యువకులకు అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు ఒక ప్రకటనలో తీపి కబురు అందించారు. రాబోయే పోలీస్ ఉద్యోగ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి (రెసిడెన్షియల్ ) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అర్హులైన పేద యువతకు సరైన శిక్షణ అందించి, వారు తమ ఉద్యోగ కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహించడానికే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమానికి ఎంపిక కాగోరే ఆసక్తి కలిగిన యువతీ యువకులు తమ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అందజేయాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు స్థానిక అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో స్వయంగా హాజరై తమ దరఖాస్తు ఫారాలను సమర్పించాలని ఎస్ఐ సూచించారు.

## అశ్వారావుపేటలో వ్యక్తి అదృశ్యం ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



**అశ్వారావుపేట ప్రజా జ్యోతి ఆగస్టు 26**

అశ్వారావుపేట మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీకి చెందిన మేడి నరసింహారావు (38) అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు ప్రారంభించారు. స్థానిక ఎస్‌హెచ్‌వో యయాతి రాజు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 11వ తేదీ రాత్రి నరసింహారావు తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యు లు పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి గురై ఆయన ఇంటి నుంచి వెళ్లినట్లు తెలుస్తోంది. వెళ్లే సమయంలో తన సెల్‌ఫోన్‌ను కూడా ఇంట్లోనే వదిలివెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని పోలీసులు కోరారు.సమాచారం అందించాల్సిన **చిరునామా / ఫోన్ నంబర్లు: అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ అత్యవసర సహాయక సంఖ్య: డయల్ 100**

## ట్రాక్టర్ - బైక్ గుద్దుకున్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలు!



**అశ్వారావుపేట ప్రజా జ్యోతి ఆగస్టు 26:** అశ్వారావుపేట – భద్రాచలం ప్రధాన రహదారిపై భాస్కర్ షోరూమ్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ – బైక్ ఢీకొన ఘటనలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదంలో క్షతగాత్రుడి తల భాగం నుండి విపరీతంగా రక్తం శ్రవం అయింది పరిస్థితి విషమంగా మారింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించినప్పటికీ, అత్యవసర సమయంలో అంబులెన్స్ అందుబాటులోకి రాలేదు అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో స్థానికులు వెంటనే సమయస్ఫూర్తితో స్పందించి, మానవత్వంతో క్షతగాత్రుడిని ఒక ఆటోలో సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించారు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తి వివరాలు మరియు ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది

♦ పూసపల్లి ఓసీకి అనుమతులు ♦ కొన్నేళ్ల ఉత్కంఠకు తెర.. పనులు ప్రారంభించడమే తరువాయి ♦ ఓబీ టెండర్ పూర్తి నిర్వహించి త్వరలో ఉత్పత్తి పనులకు శ్రీకారం ♦ ఇల్లందుకు సుమారుగా 14 ఏళ్ల భవిష్యత్తు ♦ డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్మికులు తిరిగి వచ్చేనా? ♦ సీఎండీ సంతకంతో కార్మికుల్లో ఆనందం.. ♦ త్వరలో శంకుస్థాపనకు అవకాశం

# కళకళలాడనున్న ఇల్లందు ఏరియా



ఇల్లందు, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓపెన్‌కాస్ట్) కు ఎట్టకేలకు అనుమతులు లభించడంతో ఇల్లందు ఏరియాలో కొత్త ఉత్సాహం నెలకొంది. పూసపల్లి ఓసీకి అనుమతులు ఇస్తూ సింగరేణి సీఎండీ ఫైల్‌పై సంతకం చేసినట్లు తెలుస్తుంది. దీంతో కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడినట్లయింది. ఓబీ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఇక క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడమే తరువాయి అన్న పరిస్థితి నెలకొంది. ఓసీ అందుబాటులోకి వస్తే ఇల్లందు ఏరియాకు సుమారుగా 14 ఏళ్ల భవిష్యత్తు ఉంటుందని కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతుంది.

### ›› కొన్నేళ్ల ఉత్కంఠకు తెర

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓపెన్‌కాస్ట్) ప్రారంభం కోసం కార్మికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియలో జాప్యం చోటుచేసుకోవడంతో ఎప్పుడు పనులు ప్రారంభమవుతాయోనన్న ఉత్కంఠ నెలకొంది. తాజాగా సీఎండీ స్థాయిలో అనుమతుల ఫైల్‌కు ఆమోదం లభించడంతో ప్రాజెక్టు ముందుకు కదిలింది.

### ›› సీఎండీ సంతకంతో ముందడుగు

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓపెన్‌కాస్ట్) కు అనుమతి ఇస్తూ సీఎండీ ఫైల్‌పై సంతకం చేయడంతో ప్రాజెక్టుకు కీలకమైన ముందడుగు పడింది. దీంతో ఇన్నాళ్లుగా నిలిచిపోయిన ప్రక్రియ వేగం పుంజుకోనుంది. అధికారిక ప్రక్రియలు పూర్తయిన అనంతరం పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. కాగా పూసపల్లి ఓసీకి సంబంధించిన ఓవర్‌బర్డెన్ (ఓబీ) పనుల టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించేందుకు మార్గం సుగమమైంది. ఓబీ పనులు ప్రారంభమైన తర్వాత దశలవారీగా ఉత్పత్తి కార్యకలాపాలు కూడా ప్రారంభం కానున్నాయి. దీంతో పూసపల్లి ఓసీ పనులు ఇక కార్యరూపం దాల్చనున్నాయి.

### ›› ఇల్లందుకు 14 ఏళ్ల భవిష్యత్తు

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసీ) ప్రారంభమైతే ఇల్లందు ఏరియాకు సుమారుగా 14 ఏళ్ల భవిష్యత్తు ఉంటుందని కార్మికుల్లో ఆశాభావం వ్యక్తమవుతుంది. ప్రాజెక్టు ద్వారా బొగ్గు ఉత్పత్తి కొనసాగడంతో సింగరేణి ఏరియాకు భరోసా ఏర్పడటంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రతకు కూడా ఊతం లభించనుంది. ఇల్లందు ఏరియా భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు కూడా తెరపడే అవకాశం ఉంది.




### ›› డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్మికులు తిరిగి వచ్చేనా?

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసీ) ప్రారంభం నేపథ్యంలో జెకె ఓసిలో ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ పై వెళ్లిన కార్మికులు మరల ఇల్లందు ఏరియాకు వచ్చేనా అన్న ఆసక్తి నెలకొంది. ఓసీ కార్యకలాపాలు ప్రారంభమైతే డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్మికులను తిరిగి ఇల్లందు ఏరియాకు తీసుకువచ్చే అవకాశముందా? అన్న చర్చ కార్మిక వర్గాల్లో కొనసాగుతుంది. తమకు తిరిగి ఇల్లందులోనే విధులు నిర్వహించే అవకాశం లభిస్తుందా అని పలువురు కార్మికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### ›› కార్మికుల్లో ఆనందం

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసీ)కి అనుమతులు లభించడంతో కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. ఏళ్ల తరబడి ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్న వారికి తాజా పరిణామాలు ఆశలు కలిగించాయి. ఓసీ ప్రారంభంతో తమ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు మరింత భరోసా ఏర్పడుతుందని కార్మికులు భావిస్తున్నారు.

### ›› ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఆశలు

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసీ) ప్రారంభమైతే ప్రత్యక్షంగా సింగరేణి కార్మికులకు, పరోక్షంగా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. రవాణా, కాంట్రాక్ట్ పనులు, చిన్న వ్యాపారాలు తదితర రంగాల్లో కూడా కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉండటంతో ఇల్లందు పట్టణ ఆర్థిక పరిస్థితిపై సానుకూల ప్రభావం పడుతుందని స్థానికులు ఆశిస్తున్నారు.



### ›› త్వరలోనే శంకుస్థాపన?

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసీ) కి అనుమతుల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో త్వరలోనే శంకుస్థాపన చేసే అవకాశం ఉందనే చర్చ జరుగుతుంది. శంకుస్థాపన తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, పనుల ప్రారంభానికి అవసరమైన ప్రక్రియలు వేగవంతమవుతున్నట్లు సమాచారం. శంకుస్థాపన అనంతరం ఓబీ పనులు ప్రారంభమై, తదనంతరం ఉత్పత్తి కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి.

### ›› మళ్లీ కళకళలాడనున్న ఇల్లందు

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసీ) ప్రారంభమై ఇల్లందు ఏరియా భవిష్యత్తుకు కీలక మలుపుగా మారనుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు కార్యరూపం దాల్చనుండటంతో కార్మికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సుమారుగా 14 ఏళ్లపాటు ఏరియాకు భవిష్యత్తు లభించనుండటంతో ఇల్లందు మళ్లీ సింగరేణి కార్యకలాపాలతో కళకళలాడనుందన్న ఆశాభావం వ్యక్తమవుతుంది.

### ›› ఫారెస్ట్ ప్రక్రియ వేగవంతం చేసేనా?

జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసి)కి అనుమతులు ఇస్తూ సియండి ఫైల్ పై సంతకం చేయడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఓసి పనులు ప్రారంభం కావాలంటే ఫారెస్ట్ శాఖకు సంబందించిన పనులు వేగవంతం చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఫారెస్ట్ శాఖకు సంబందించిన పనులు కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి ఈఎన్సికి ఆ నివేదికలు పంపితే స్టేజ్ 1 అనుమతులు కూడా వస్తే పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంటుంది. కానీ ఫారెస్ట్ శాఖకు సంబందించిన పనులు జాప్యం జరిగే మాత్రం ఓసి ప్రారంభం కూడా ఆలస్యం అయ్యే అవకాశం లేకపోలేదు. అటవీ శాఖ చేయాల్సిన పనులు త్వరగా పూర్తి చేస్తే 2026లోనే పూసపల్లి ఓసి ప్రారంభం అవుతుంది. ఒక వేళ కొంత ఆలస్యం అయితే మాత్రం 2027 లో పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. కానీ ఎప్పుడు పనులు ప్రారంభం అవుతాయో అనేది తెలియాల్సి ఉంది.

**ఏదిఏమైనా గత కొన్ని ఏళ్ల నుంచి ఇల్లందు ఏరియా పై నెలకొన్న సంధిగ్దానికి సంస్థ సీఎండీ ఫైల్ పై సంతకం చేయడంతో తెర పడిందనే చెప్పొచ్చు.**

### ›› ఇల్లందు ఏరియా భవిష్యత్తుకు డోకా లేదు: జె వెంకటేశ్వర్లు, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు, ఐఎన్టియుసి



సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా భవిష్యత్తుకు ఇక ఎలాంటి డోకా లేదు. సింగరేణి మనుగడ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తుంది. ఇల్లందు ఏరియా జెకె ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసి) కోసం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎంతో కృషి చేయడం జరిగింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి ఇల్లందు ఏరియాలోని పూసపల్లి ఓసి ని కాలయాపన చేయకుండా ప్రారంభించాలని, అన్ని రకాల అనుమతులు వచ్చేందుకు చొరవ చూపాలని పలు మార్లు కోరడం జరిగింది. పూసపల్లి ఓసికి అనుమతులు వచ్చేందుకు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఐఎన్టియుసి నాయకత్వం నిరంతరం కృషి చేసింది. జెకె ఓసిలో ఉత్పత్తి తగ్గిన నేపథ్యంలో ఇల్లందు ఏరియా నుండి ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ పై వెళ్లిన కార్మికులను తిరిగి ఇల్లందుకు వచ్చేలా చూస్తాం. ఇల్లందు ఏరియా భవిష్యత్తు పెరిగేలా సహకరించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, సింగరేణి సిఎండి, డైరెక్టర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.